## ప్రతి గ్రామానికీ ప్రణాళిక ఉంటేనే అభివృద్ధి సాధ్యం





# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 12 అక్టోబరు, 2025 | పేజీలు : 06


# మహాత్మ జ్యోతిబా ఫూలే గురుకుల పాఠశాల తనిఖీ



### వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ప్రజాపక్షం / దుగ్గొండి :** దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలో గల మహాత్మ జ్యోతిబా ఫూలే బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల వసతి సదుపాయాలు, విద్యార్థులకు అందుతున్న భోజనం, తరగతుల నిర్వహణ, హాజరు పట్టికలు, విద్యా ప్రమాణాలు, శుభ్రత వంటి అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకున్నారు. వసతి గదులు, డైనింగ్‌హాల్, తరగతి గదులు, మరుగుదొడ్ల పరిస్థితులు గురించి అడిగి వివరాలు తీసుకున్నారు. విద్యార్థులకు మంచి భోజనాన్ని వంట సరుకులను ఎప్పటికప్పుడు పండ్లు కూరగాయలు తాజాగా ఉండాలని, వంటగది, ఆయిల్, పప్పు, వంటకు సంబంధించినవి నాణ్యతను ఉండేలా చూడాలని అన్నారు. భోజన నాణ్యతను పరిశీలించి ప్రతిరోజు మెనూ కచ్చితంగా పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు. వసతి గృహంలో అమర్చిన ఫిర్యాదుల పెట్టెను తెరచి ఫిర్యాదులను పరిశీలించారు. సైన్స్ ల్యాబ్ కావాలని విద్యార్థులు కోరగా వెంటనే ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండుటకు చదువుతోపాటు క్రీడలు కూడా ఆడాలని, విద్యార్థుల కొరకు బాస్కెట్బాల్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు .కలెక్టర్ వెంట జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, తాహసిల్దార్, ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## యువత శాస్త్రీయ దృక్పథాన్ని
# పెంపొందించుకోవాలి




**ప్రజాపక్షం/ తొర్రూరు :** యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్‌కుమార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు దుబ్బతండాలో మహబూబాబాద్ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్ యం. యాదలక్ష్మి ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ నేటి యువత దేశ భవిష్యత్తు అని, శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగితేనే భారతదేశం సమగ్రాభివృద్ధి సాధించగలదన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు పరిశోధనాత్మక దృష్టిని పెంపొందించుకోవాలని, ప్రతీ విషయాన్ని ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తొర్రూరు అదనపు ఎస్ఐ శివరామకృష్ణ, నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ సమాజంలో ఇంకా కొనసాగుతున్న మూఢనమ్మకాలు, తప్పుడు ప్రచారాలు, ఆధారంలేని నమ్మకాలను విజ్ఞానంతో ఎదుర్కోవడం ప్రతీ విద్యావంతుడి బాధ్యత అని అన్నారు. యువత సమాజానికి మార్గదర్శకులు కావాలని అన్నారు. ప్రతీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ తమ గ్రామంలో ప్రజలతో కలిసి శాస్త్రీయ అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.మాధవిలత, కె.ప్రపుల, రజిని, స్రవంతి, సమత డిగ్రీ కళాశాల పీఓ తండా హరీశ్, ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరినాయక్, పోలీసులు భజన్‌లాల్, కృష్ణ, జర్నలిస్టు జిలుకర రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాత ఫోన్లను ప్లాస్టిక్ సామాన్లుకు ఇస్తున్నారా జర జాగ్రత్త..!

**ప్రజాపక్షం / మంగపేట :** మండలంలో పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు టీ గ్లాస్ లు వాచ్ లు ఇస్తాము అంటూ మీ ఊరి వీధుల్లోకి ఎవరైనా వస్తే తొందరపడి మీ ఇంట్లోని పాత మొబైల్ ఫోన్లను అమ్మేయకండి. ఇలా చేయడం వల్ల పీకల్లోతు చిక్కుల్లో పడతారని అధికారులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా ఇళ్లల్లో నిరుపయోగంగా పడి ఉన్న ఫోన్లను ఇచ్చేసి డబ్బులుగానీ ప్లాస్టిక్ సామాన్లు గ్లాస్ లు గానీ కొందరు తీసుకూంటూ ఉంటారు. ఈ జాబితాలో మీరూ ఉంటే వెంటనే జాగ్రత్త పడండి ఎందుకంటే ఇలా తీసుకెళ్లిన పాత మొబైల్స్ నేరుగా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతాయి. ఆ నేరగాళ్లు ఈ మొబైల్ ఫోన్ల ఐఈఎంఐ నంబర్లు మదర్ బోర్డు సాఫ్ట్‌వేర్ సేకరించి మరమ్మతులు చేస్తారు. ఆ తర్వాత ఆ ఫోన్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతారు. ఇలా వచ్చిన డబ్బులో నుంచి ఈ మొబైల్ ఫోన్లను సేకరించి తెచ్చిన వారికి కమీషన్ ఇచ్చి దందా సాగిస్తున్నారు. ఇలా దేశ వ్యాప్తంగా పలు చోట్ల ఈ దందా సాగుతుంది. కనుక ముఖ్యంగా పేద ప్రజలు మోసపోతున్నారు. ఊరిలోకి ఎవ్వరైనా వచ్చి మొబైల్ ఫోన్ అమ్మతారా అంటే వారికీ దూరంగా ఉండండి సైబర్ నేరగాళ్ల నుంచి మీ కుటుంబాన్ని కాపాడుకోండి.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**ప్రజాపక్షం/ తొర్రూరు :** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామనర్సయ్య ఆధ్వర్యంలో శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. పీడీజీ లయన్ ముచ్చ రాజి రెడ్డి, లయన్ తమ్మెర ఉమా విశ్వేశ్వర్‌రావు, క్లబ్ సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ పెరుమాండ్ల రమేశ్ కుమారుడు వర్షిత్‌గౌడ్‌ల పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం వారి ఆర్థిక సహకారంతో డివిజన్ కేంద్రంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, చింతలపల్లి రోడ్డులోని రోహిత్ పిల్లల హాస్పిటల్ వద్ద అన్నదానం, రిక్షా కాలనీలో 20 కుటుంబాలకు చీరెలు, టీ షర్టు, టవల్స్ పంపిణీ, శ్రీ వేంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల, ఎస్సీ కళాశాల హాస్టల్ విద్యార్థినీలకు పరీక్షా ప్యాడ్‌లు, రూ.6వేల విలువ చేసే సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. గోశాల నిర్మాణానికి రూ.3వేలు అందించారు. చిట్యాల జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులకు ఆల్ ఇన్‌వన్ పుస్తకాలు పంపిణీ చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పీడీజీ లయన్ డాక్టర్ కె.రాజేందర్‌రెడ్డి, పీఆర్‌సీ తమ్మెర విశ్వేశ్వర్‌రావు, ఆర్‌సీ దామెర సరేశ్, జోన్ చైర్మన్ చిదిరాల నవీన్, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్‌రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, పీఆర్‌సీ తమ్మెర వీరభద్రరావు, పాస్ట్ ప్రెసిడెంట్ మున్నూరు కోటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్, హాస్టల్ వార్డెన్ మధురిమ, ఉపాధ్యాయ బృందం అశోక్, శ్రీను, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనగామ జిల్లా ఆవిర్భావ సంబరాలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ జిల్లా ఆవిర్భావ సంబరాలను ఘనంగా నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలో సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ఎంఆర్ గార్డెన్స్‌లో జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళంపల్లి రాజు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే టి రాజయ్య, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పసునూరి రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ జిల్లా కోసం ప్రజలు గొప్ప పోరాటం చేశారని, 5 మండలాలు జనగామ జిల్లాలో కలిపామని ఎప్పటికీ జనగామ జిల్లా కేంద్రం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఉద్యమకారులపై కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడి హేయమైన చర్య

ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపెల్లి సురేష్



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి హేయమైన చర్య అని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపెల్లి సురేష్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పిఎస్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడం రాజ్యాంగాన్ని అవమానించడమే అని అన్నారు. ఇలాంటి ఘటనకు పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.ఇలాంటి సంఘటన వ్యక్తిగతంగా ఒక వర్గంపై చేసిన దాడిగా భావిస్తున్నామని అన్నారు.న్యాయమూర్తిపై దాడికి నిరసనగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు ఈ నెల 13న ధర్నా కార్యక్రమం ఉంటుందని మండలాల వారిగా కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకుడు సముద్రాల తిరుపతి,గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకుంట సదానందం,ఉపాధ్యక్షుడు కొలుగూరి శ్రీకాంత్,ఎమ్మార్పిఎస్ నాయకులు లింగాల సాగర్,ఇనుగాల ప్రవీణ్,బెల్లంపెల్లి ప్రవీణ్,బీసీనాయకులురమేష్‌తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని టిపిటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టి పిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి మా ట్లాడుతూ సర్వీస్‌లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేకుండా ప్రభుత్వం సుప్రీంకోర్టులో త్వరలో రివ్యూ పిటిషన్ వేయాలని అన్నారు. కామన్ సీనియారిటితో ఎల్ఎఫ్ఎల్ ప్రమోషన్ ఉండాలన్నారు. రాష్ట్ర వ్యా ప్తంగా ప్రాథమిక పాఠశాలలోని ఎస్‌జీటీ పోస్టులను త గ్గించి హైస్కూల్‌లో పీఈటీ పోస్టులు ఇస్తే ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం అవుతాయని, అవే పోస్టులతో ప్రతీ ప్రాథమిక పాఠశాలకు తరగతికి ఒక ఉపాధ్యాయున్ని, ఒక ప్రధానోపాధ్యాయున్ని, వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి టి.రవీందర్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ఒకరు లేదా ఇద్దరు టీచర్లతో 18 సబ్జెక్టులు బోధిస్తూ నాణ్యమైన విద్య అందించడం సాధ్యం కాదని, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని సవరించి ప్రాథమిక పాఠశాలల్లో కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు, ఒక ప్రధానోపాధ్యాయులను, వ్యాయామ ఉపాధ్యాయులను ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహులపేట టిపిటిఎఫ్ మండల అ ధ్యక్షులు క్రాంతికుమార్, దంతాలపల్లి టిపిటిఎఫ్ మండ ల ప్రధాన కార్యదర్శి చింతల సురేశ్, టిపిటిఎఫ్ బాధ్యు లు వెంకట్రాంనర్సయ్య, ఎ.యాకయ్య, పాషా, బొమ్మ శ్రీనివాస్, కె.ఆంజనేయులు, బి.సంపత్, కె.సురేశ్, కృష్ణ, రాములు, సంతోశ్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమవుతున్న
# ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి




**ప్రజాపక్షం /జనగామ :** అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జనగామ మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామంలో ప్రభుత్వ సీలింగ్ భూములను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమాలకు పాల్పడి అమ్ముకుంటున్న విషయం తెలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ ఎర్రగొల్లపహాడ్ గ్రామంలో సుమారు వంద ఎకరాల ప్రభుత్వ భూమి సీలింగ్ భూమిగా ఉందన్నారు. కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకొని సంబంధం లేని నెంబర్లలో రిజిస్ట్రేషన్ చేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారన్నారు. అదే గ్రామంలో గుంట భూమి లేని వారు అనేక మంది ఉన్నారని వారికి అన్యాక్రాంతం అవుతున్న సీలింగ్ భూమిని పంచాలన్నారు. ఈ భూములపై జిల్లా కలెక్టర్ స్పందించాలన్నారు. గ్రామంలోని మొత్తం భూమిని సర్వే చేసి నిరుపేదలకు పంచాలని లేని పక్షంలో ప్రజల్ని సమీకరించి పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వ సీలింగ్ భూమికి సర్వే నెంబర్ లేకున్నా దొంగ సర్వే నెంబర్లు సృష్టించి అక్రమంగా పట్టా చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొత్కనూరి ఉపేందర్, గూండెల్లి రాజు, సిద్దులు, సార్ల భాస్కర్, పాలమాకుల క్రాంతి, పుట్ట శేఖర్ కొత్తపెల్లి సంపత్, వజ్జే సిద్దులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఆటో బోల్తా

ఒకరికి తీవ్ర గాయాలు

మరొకరికి స్వల్ప గాయాలు



**ప్రజాపక్షం/ రఘునాథపల్లి:** ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి ఒకరికి తీవ్ర గాయాలు కాగా, మరొకరికి స్వల్ప గాయాలైన సంఘటన శనివారం మధ్యాహ్నం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్ర తండాకు చెందిన మాలోతు మహేందర్ తన ఆటోలో కూలీలను ఎక్కించుకుని రఘునాథపల్లి మండల కేంద్రానికి వచ్చి కూలీలను వదిలిపెట్టి, ఆటో తిరిగి వెళ్తున్న క్రమంలో ఖిలాషాపూర్ రోడ్‌లో గల కేఎన్ఎన్ ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి ఆటో డ్రైవర్ మహేందర్ తలకు, భుజానికి తీవ్ర గాయాలు కాగా, ఆటోలో ప్రయాణిస్తున్న సుశాంత్ అనే మరొక వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108 కి సమాచారం అందించగా మహేందర్‌కు వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఇందులో 108 వైద్య సిబ్బంది భాస్కర్, పైలట్ సంపత్‌లున్నారు.

## డబుల్ బెడ్రూమ్ ఇండ్లు పంపిణీ చేసే వరకు పోరాటం ఆగదు



**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను పేదలకు పంపిణీ చేసే వరకు పోరాటం ఆగదని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి.యాకూబ్‌లు అన్నారు. శనివారం తొర్రూరు మండల కేంద్రంలో గోపాలగిరి రోడ్డులో నిర్మించిన 284డబుల్ బెడ్రూం ఇండ్లను లబ్దిదారులకు పంచాలని సీపీఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ అనంతరం రెండవ విడత డబుల్ బెడ్రూంల వద్ద నిరుపేదలతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం సీపీఎం పార్టీ తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండి.యాకూబ్‌లు మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేసే వరకు పోరాటం ఆగదని, అధికారులు ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల కోడ్ తరువాత అని హామీ ఇచ్చిన హామీని అధికారులు లబ్దిదారులకు పంపిణీ చేసి మాట నిలబెట్టుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన వారందరికి పంపిణీ చేయాలని లేనిచో పోరాటాన్ని దశలవారిగా ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు దొనక దర్గయ్య, జమ్ముల శ్రీను, రవి, సోమయ్య, అమీర్, శోభ, ధర్మయ్య, సాయిలు, వరలక్ష్మి, శ్రీలత, షమీనా, అరుణ, అమీనా, రేణుక, భవాని, నాగమణి రాధ, శ్రీను, అఖిల్, వసంత, కృష్ణ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మల్లూరు నరసింహుని సేవలో తివారి

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లూరు హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచులక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల ఆలయంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎండోమెంట్ సెల్ అధ్యక్షుడు సుదర్శన ప్రసాద్ తివారీ హేమాచల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారత దేశం అగ్ర స్థానంలో ఉండాలని, బీహార్ శాసనసభ ఎన్నికలలో బిజెపి ఘనవిజయం సాధించాలని, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఎన్నికలో ఘనవిజయం సాధించాలని ప్రార్థించారు. వీరి వెంట బిజెపి ములుగు జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరావు, బీజేపీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం



ప్రజాపక్షం/శివ్వంపేట : అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అందించే సిఎం సహాయనిధి ఎల్ఓసి చెక్కులు ఒక వరంలా అండగా నిలుస్తున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్‌గుప్తా అన్నారు. మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన జంగం రాజు భార్య జ్యోతి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ తక్షణ సహాయం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో ప్రభుత్వం నుంచి మంజూరు అయిన రూ. 3లక్షల ఎల్ఓసీ చెక్కును నవీన్‌గుప్తా అందజేశారు. ఎల్ఓసీ చెక్కు మంజూరుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారాల గణేశ్, కములయ్యగారి వెంకటేశ్, బిస్కుంద అంజయ్య, ఇసారపు రాజుగౌడ్, దేవనబోయిన కృష్ణ, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## బిసిసెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు




ప్రజాపక్షం/కౌడిపల్లి :మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు రైలాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్ గౌడ్ పుట్టిన రోజులు పురస్కరించుకొని వెంకట్రావుపేట్ గేటు వద్ద శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శ్రీనివాస్ గౌడ్ శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి రాములు ఉపాధ్యక్షులు పోచగౌడ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కోర్ర శీను నాయక్, మహేందర్ నాయక్, మాజీ సర్పంచ్ సంజీవులు, నాయి సత్యనారాయణ, అల్మాయిపేట శ్రీనివాస్, కుమార్ గౌడ్, కుమ్మరి సుధాకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శునకాలతో పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాపక్షం/రేగోడ్:మండల కేంద్రంలోని వీధి కుక్కలు హల్చల్ సృష్టిస్తున్నాయి. శునకులు విశ్వరూపం చూపిస్తుయి వీధిలో శునకులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి పెద్దగా అరుస్తూ వాహనాలు వెంట పరిగెత్తుతున్నాయి చిన్న పిల్లల ఆరుబయట ఆడుకుంటే చాలు వెంబడి స్తున్నాయి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## గీతం ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ కిషోర్ కుమార్‌కు పిహెచ్‌డి

ప్రజాపక్షం/పటాన్‌చెరు: ఫార్మా స్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి బి.కిశోర్ కుమార్‌ను డాక్టరేట్ వరించింది. ఎంచుకున్న క్యాన్సర్ నిరోధక ఔషదాల కోసం నానోబబుల్ సాంకేతికతను ఉపయోగించి అల్ట్రాసౌండ్ సహాయం ఔషద పంపిణీ వ్యవస్థ అభివృద్ధి ఆయన అధ్యయనం చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి శివకుమార్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. జీవ అనుకూలత (బయోకాంపాజిబుల్) పాలీ (లాక్టిక్ కో గ్లైకోలిక్ ఆమ్లం (పగా) నానోబబుల్స్ లో కాన్సర్ నిరోధక ఔషదాలను దసటినిబ్ ఫాల్ఫోస్పిక్లిక్ కప్పి ఉంచే వినూత్న నానోబబుల్ ఆధారిత వ్యవస్థను డాక్టర్ కిషోర్ కుమార్ పరిచయం చేశారు. ఈ నానోకారియర్లు ,అల్ట్రాసౌండ్ ద్వారా క్రియాశీలం చేసినప్పుడు కణిత ప్రదేశాల వద్ద ఖచ్చితంగా మందులను విడుదల చేస్తాయి. లక్ష్యంగా నియంతిత పంపిణి నిర్ధారిస్తాయి. ఈ అధ్యయనం ఔషద ద్రావణీయత జీవ లభ్యత ,చికిత్సా సామర్థ్యంలో గణనీయమైన మెరుగుదలను ప్రదర్శించింది. అదే సమయంలో శరీరంపై దుష్ప్రభావాలను గణనీయంగా తగ్గిస్తుంది. ఇన్ విట్రో ఫలితాలు క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా మెరుగైన సెల్యులార్ తీసుకోవడం బలమైన కణాలను విషపూరిత మైనవిగా నిర్ధారించాయి. ఈ పురోగతి నానోమెడిసిన్ ఖచ్చితంగా క్యాన్సర్ కణాన్నే దిబ్బతీసి చికిత్స (పెసిషన్ అంకాలజీ ) లో ఒక పెద్ద ముందడుగును సూచిస్తుంది. రొమ్ము క్యాన్సర్‌కు మించి సంభావ్య క్లినికల్ వినియోగంలో సురక్షితమైన మరింత ప్రభావంతమైన క్యాన్సర్ చికిత్సల నిర్ధారణలో (స్కెలబుల్ ప్లాట్ ఫామ్ ) తోడ్పడుతుంది. డాక్టర్ కిషోర్ కుమార్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పిహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్, డి.ఎస్ రావు గీతం రెసిడెంట్ డైరెక్టర్ డివీవీఎస్ఆర్ వర్మ పలు విభాగాల అధిపతులు సిబ్బంది పలువురు అభినందించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



ప్రజాపక్షం/సంగారెడ్డి: రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ,బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాదని ,ఆ పార్టీ వాళ్లలో వాళ్లు కొట్టుకొంటున్నారని ,అధికారులు బయపడాల్సిన అవసరం లేదని, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శనివారం సదాశివపేట ,మున్సిపల్ అధికారులు ఎకో పట్టణ అభివృద్ధి గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల్లో చేసిందేమి లేదన్నారు. 2014 లో నేను ఎమ్మెల్యేగా ఉన్నపుడు కందకం రోడ్డు కోసం 20 కోట్లుల నిధులు వేస్తే ఇంకా ఐదు కోట్లు పనులు ఈ 10 ఏళ్లలో పూర్తిచేయలేక పోయారన్నారు. మళ్లి నేనే రివ్యూ చేయాల్సి వస్తుందంటే సదాశివపేట ప్రజలు ఆలోచించాలన్నారు. కందకం సమస్యను మాజీ మంత్రి హరీష్‌రావు ,ఎమ్మెల్యే చింతాప్రభాకర్‌లు పట్టించుకోలేదన్నారు. సదాశివపేట, ప్రజలు నాకు రెస్ట్ ఇచ్చారు. చింతాప్రభాకర్ స్థానికుడు కాబట్టి ఆయనకు ఓటు వేశారు. ఆ విషయంలో నేనేప్పుడు బాధపడలేదన్నారు. గెలుపు ఓటములు , నన్ను ప్రభావితం చేయాలేవన్నారు. నా రాజకీయ ప్రమాణం కష్టాలతో కూడుకున్నదన్నారు. రాత్రి పూట జెండాలు కట్టి పగటి పూట ధర్నాలు చేసి ఎదిగిన చరిత్ర నాదని ,కులం పేరు చెప్పుకొని రాలేదని జనం మధ్య నుంచే వచ్చానని ఆవేధన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఉంది కాబట్టి ముఖ్యమంత్రి తో మాట్లాడి నిధులు తెచ్చి సదాశివపేట పట్టణాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. అధికారులు ప్రతి పాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోటి.జిఐపిసి నిర్మల జగ్గారెడ్డి సిడిసి చైర్మన్ గడీల రామ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కందికృష్ణ ,పట్టణ పార్టీ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ బీసీ కార్పోరేషన్ డైరెక్టర్ పట్నం సుభాన్, మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మాజీ కౌన్సిలరు గుండు రవికుమార్, వాజీద్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి చిరు బిట్ల ప్రేమ్ కుమార్, కోదూరు. శరత్, చంద్ర చోటు బాయి. ఇంజనీర్ రాజేష్, సంబంధిత అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశావహుల ఎత్తుగడలు చిత్తయినాయి!

### పటా పంచలు అయిన నాయకుల ప్లాన్..?

ప్రజాపక్షం/నిజాంపేట్:బిసిలకు 42 శాతం రిజర్వేషన్లతో గ్రామాలలో రిజర్వేషన్లు తారు మారు అయినా విషయము అందరికీ తెలిసినదే. కొన్ని గ్రామాలలో పార్టీల నుండి టిక్కెట్టు రానియెడల మనమే ఇండిపెండెంట్గా ఒక వ్యక్తిని నిలబెట్టకుందాం గెలిపించుకుందాం అంటూ మండలంలో ని గ్రామాలలో కొందరు వివిధ పార్టీలకు చెందిన నాయకుల పన్నాగం బెడిసి కొట్టినట్లు విశ్వసనీయ సమాచారం. అన్ని పార్టీలలోని నాయకులు అనగా బిఆర్ఎస్ ,కాంగ్రెస్ , బిజెపి పార్టీల నుండి నాయకులు కొందరు ఏకమై పార్టీల నుండి టిక్కెట్ రాణి ఎడల ఇండిపెండెంట్గా మనలో ఒక వ్యక్తిని నిలబెట్టుకొని గెలిపించుకుందాం అంటూ గ్రామాలలో ప్రచారం జరుగుతుంది. కానీ వారి ఆశలన్నీ బెడిసి కొట్టినాయని కొందరు చర్చించుకుంటున్నారు. ప్రతి ఒక్క పార్టీ నుండి ఒక అమాయకునికి టిక్కెట్ ఇచ్చి ఓడించాలని అన్ని పార్టీల నుండి కొందరు నాయకులు తయారైనట్లు సమాచారం. ఏ పార్టీలోనైనా కుట్రలతో కుతంత్రాలతో మండలంలో రాజకీయాలు నడుపుతున్నారని ఎత్తులకు పైఎత్తులు వేస్తూ పైకి చూడ మంచి గానే మాట్లాడుతూ లోలోపల ఎన్నో కుతంత్రాలతో ఉంటూ రాజకీయాలు నడిపిస్తున్నారని ప్రచారం జరుగుతుంది. నీతివంతమైన రాజకీయాలు కాకుండా కుళ్ళు రాజకీయాలతో కుట్రలతో అన్ని పార్టీల నాయకులు కొందరు కలిసి సిండికేట్ గా ఏర్పడి ఎలాగైనా సరే ఎన్నికలలో గెలవాలి ఇండిపెండెంట్గా నామినేషన్ వేసి గెలవాలని తపనతో మండలంలో కొందరు పావులు కదుపుతున్నారని సమాచారం. మళ్లీ ఎన్నికలు నోటిఫికేషన్ వచ్చేవరకు మండలంలో రాజకీయాలు ఎలా రసవత్తరంగా కొనసాగుతాయో అని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## సిజెఐపై దాడి చేయడం అంటే రాజ్యాంగంపై దాడి చేయడమే

### ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ

ప్రజాపక్షం/భూపాలపల్లి :భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి బి ఆర్ గవాయిపై జరిగిన దాడి ని తీవ్రంగా ఖండిస్తు న్నామని, భారత రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా చూడడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅ తిథిగా జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ..భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై జరిగిన దాడి భారత రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై దాడిగా చూడడం జరుగుతుందని అన్నారు. దీని వెనుక ఉన్న మనువాద బావజాలం వ్యక్తులు ఏకంగా సీజేఐ పైకే దాడి చేశారంటే ఈ దేశంలో మతోన్మాదుల ఆగడాలు వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ఏ విధంగా ఉందో భారత సమాజం ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుగుంట్ల మహేష్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లా సతీష్ మాదిగ, జిల్లా కార్యదర్శి బచ్చల చిరంజీవి మాదిగ, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి శీలపాక హరీష్ మాదిగ, మలహర్ మండల అధ్యక్షుడు మంత్రి రాజబాబు పాల్గొన్నారు.

## యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం : కలెక్టర్ పావీణ్య

ప్రజాపక్షం/సంగారెడ్డి: వివిధ సమస్యలపై ప్రజలు తమ ఆర్జీలు ,ఫిర్యాదులు, సమర్పించుకునే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేది న యథావిధిగా నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలంతా ఈ విషయాన్ని గమనించి తమ సమస్యలు ఫిర్యాదులు ,వినతులు సంబందిత అధికారులకు అందజేయడానికి ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావచ్చని కలెక్టర్ సూచించారు.

## నూతన విజే లీగల్ అసోసియేట్స్ కార్యాలయ ప్రారంభోత్సవం

ప్రజాపక్షం/పటాన్‌చెరు : సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో అడ్వకేట్ విజయ్ భాస్కర్ నూతనంగా ఏర్పాటు చేసిన విజే లీగల్ అసోసియేట్స్ కార్యాలయ ప్రారంభోత్సవంలో పటాన్చెరు కార్పోరేటర్ కుమారి యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతన లీగల్ అసోసియేట్స్ కార్యాలయాన్ని ప్రారంభించి విజయభాస్కర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అత్యున్నత న్యాయ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని కార్పోరేటర్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ విజయభాస్కర్ ,భాస్కర్‌రావు ,బిఎస్పీ శంకర్ ,రమేష్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు

ప్రజాపక్షం/రాంచంద్రాపురం:సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం బీరం గూడ నగర్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరగాయి. బీరం గూడ నగర్ శాఖ ఆధ్వర్యంలో కిష్టారెడ్డి పేటలో 200 మందికి పైగా 5 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల చిన్నారులతో బాలల పద సంచలన్ ను నిర్వహించారు. అంతకు ముందు కాషాయం జెండాతో ధ్వజారోహణ చేసి పద సంచలన్‌ను ప్రారంభించారు. కిలో మీటర్ మేర పుర వీదుల గుండా కిడ్స్ రూట్ మార్చ్ చేశారు. తమ చిన్నారులను ఇలాంటి కార్యక్రమాల్లో పాలు పంచుకునేలా చేసిన రాష్ట్రీ స్వయం సేవక్ సంఘ్ కు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లల్లో దేశభక్తి ,క్రమశిక్షణ, సేవాభావం , వంటి సంఘ మూల్యాలను బలపరచడం మన భాధ్యత అని సంఘ్ సభ్యులు అన్నారు. బీరం గూడ నగర్ గర్వకారణంగా నిలిచేలా ఈ పద సంచలనాన్ని 200 మంది చిన్నారులతో ఘనంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో స్వయం సేవకులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలు

ప్రజాపక్షం/తొర్రూరు : మేరా యువ భారత్ వరంగల్ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మేరా యువ భారత్ యూత్ కోఆర్డినేటర్ బానోతు వీరన్న నాయక్ తెలిపారు. డివిజన్ కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ తొర్రూరు, పెద్దవంగర, దంతాలపల్లి, మరిపెడ మండలాల బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌కు 15 నుంచి 29 సంవత్సరాల యువతీ, యువకులు హాజరు కావాలని కోరారు. కబడ్డీ, టగ్ ఆఫ్‌వార్, అథ్లెటిక్స్, షటిల్ (సింగిల్స్) పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడల్లో గెలుపొందిన వారికి ట్రోఫీ మెడల్ అభినందన పత్రాలు అందజేస్తామన్నారు. ఆసక్తి కలిగిన యువతీ, యువకులు, యువజన సంఘాల ప్రతినిధులు ఈ నెల 12,13 తేదీల్లో 9959871432, 9652869215 నెంబర్ల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కలెక్టర్ సత్య శారద పరామర్శ



ప్రజాపక్షం/ వరంగల్ : ఇటీవల అనారోగ్యంతో మరణించిన నర్సంపేట ఎమ్మె ల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాం తమ్మ చిత్రపటానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం హన్మకొండలోని వారి నివాసంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# బిసిల హక్కుల కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉంది



**ప్రజాపక్షం/రాయపర్తి:** బిసిల హక్కుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కాంగ్రెస్‌పై బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా సమాజంలో వెనుకబడిన వర్గాలకు తగిన న్యాయం చేసే దిశగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిచేందుకు ప్రభుత్వం చట్టపరమైన అన్ని ప్రక్రియలు పూర్తి చేసిందన్నారు. కేంద్రంలోని బిజెపి , రాష్ట్రంలోని బిఆర్ఎస్‌లు కలిసి కుట్రలు పన్ని అడ్డంకులు సృష్టిస్తున్నాయన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలులో భాగంగా ప్రభుత్వం కుల గణన చేపట్టడమే కాకుండా ఏకసభ్య కమిషన్ కూడా నియమించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపితే దానిని రాష్ట్రపతి వద్దకు పంపి నెలలు గడిచిపోయినా నేటి వరకు తేల్చకుండా నాన్చుతున్నారన్నారు. ఈ వ్యవహారంలో బీఆర్ఎస్ ఒక్కసారైనా నిరసన తెలిపిందా అన్నారు. బిసిల పట్ల మీ చిత్తశుద్ధి ఇంతేనా అన్నారు. కాంగ్రెస్ బీసీలకు న్యాయం చేస్తుంటే ని బిఆర్ఎస్, బిజెపిల తట్టుకోలేక రాక్షసానందం పొందుతున్నాయన్నారు. తాత్కాలికంగా కోర్టు ఇచ్చిన బ్రేక్‌ను చూసి సంతోషపడుతున్నారు. కాని బిసి లకు నిజమైన న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ అన్నారు. బురద రాజకీయాలు మానకుంటే ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికల్లో తీర్పునే పునరావృతం చేస్తారని బిఆర్ఎస్, బిజెపిలకు తగిన గుణపాఠం చెబతారన్నారు. రాబోయే రోజుల్లో ఆ రెండు పార్టీలు కనుమరుగవడం ఖాయమన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన కందికట్ల కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా మృతునితో కలిసి చదువుకున్న 1993.94 పదో తరగతి చదువుకున్న మిత్రులు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 11 వేలు ఆర్థికసాయం అందచేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కందికట్ల యాకయ్య, శ్రీనివాస్, విజయ్, వాసు, మహేందర్‌రెడ్డి, సత్యం, రాంబాబు, మోహన్‌రావు, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి చికిత్సకు ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**దాతాలసహాయం మరువలేనిదని ముప్పనపల్లి సహాయ నిధి అధ్యక్షులు అబ్బు సతీష్ అన్నారు. ఏటూరునాగారం మండలం శంకరాజుపల్లి గ్రామానికి చెందిన అత్కూరి క్రాంతి, అఖిల దంపతుల కుమారుడు అత్కూరి రిత్విక్(12 నెలలు) ఊపిరితిత్తులు, గుండెకు నిమ్ము చేరి శ్వాస ఆడడం లేదు బాలుడి పరిస్థితి సీరియస్‌గా హన్మకొండ బాలసముద్రం హైరా ప్రయివేట్ హాస్పటల్‌లో చికిత్స పొందుతుండగా బాలుడి చికిత్సకై రూ.5లక్షలు వైద్య ఖర్చులు అయ్యే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. అబ్బాయి తండ్రి క్రాంతి నిరుపేద కుటుంబానికి చెందిన వారు కాగా ఎవరైనా దాతల సహాయం కోరగా ముప్పనపల్లి సహాయనిధి దాతల సహాయంతో శనివారం వరంగల్‌లోని హాస్పటల్‌కు వెళ్లి అబ్బాయిని పరామర్శించి రూ.17500 అబ్బాయి తండ్రికి అందించారు. కార్యక్రమంలో సహాయ నిధి సభ్యులు ఫైజోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మాజీ జెడ్పిటిసి సభ్యులు కొడిదల సంజయ్ తండ్రి కొడిదల రాములు అనారోగ్యంతో మృతి చెందిగా విషయం తెలుసుకున్న గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోల్లికోండ మధు తో పాటు కొంత మంది నాయకలు కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆకుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో లింగాల మాదవరెడ్డి అర్రేం వీరస్వామి పూజరి శంకర్ చీకటి శ్రీనువాస్ గుగులోత్ బాలు భాస్కర్ శక్రు హనుమ బాలు తదితరులు పాల్గోన్నారు.

## బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలుకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది



**ప్రజాపక్షం/ నర్సంపేట :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ అన్నారు. బిసిలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసానికి నిరసనగా శనివారం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపైన కాంగ్రెస్ పార్టీకి చిత్త శుద్ధి లేదని, రాజకీయ లబ్ధి కోసం బిసిలను కాంగ్రెస్ పార్టీవాడుకుంటుందని విమర్శించారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలన్నారు. కాంగ్రెస్, బిజెపి రాజ్యాంగబద్ధంగా బిసిలకు 42 శాతం రాజకీయ, విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లులు, ఆర్డినెన్స్‌లు గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండగా కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితంగా జీవో నెంబర్ 9ని విడుదల చేసి నేడు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేసిందన్నారు. బిసిల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశారని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. తక్షణమే 42శాతం రిజర్వేషన్ అమలుచేసి ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నల్ల మనోహర్ రెడ్డి, మచ్చిక నర్సయ్య, గోనె యువరాజు, వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, మండల శ్రీనివాస్, పుల్లూరి స్వామి గౌడ్, దేవోజు సదానందం, శివరాత్రి స్వామి, ఎండి పాషా, గందె చంద్రమౌళి, రామాసాయం సుధాకర్ రెడ్డి, పెండ్యాల యాదగిరి, రాయరాకుల సారంగం, బీరం నాగిరెడ్డి, కొల్లూరి లక్ష్మి నారాయణ, గుండెబోయిన శివ కోటి, మంద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవం




**ప్రజాపక్షం/ నర్సంపేట:** నర్సంపేట పట్టణం లోని విజ్డమ్ పాఠశాలలలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల డైరెక్టర్ జావిద్ అధ్యక్షతన బాలికలక దినోత్సవ వేడుకలు నిర్వహించగా రిసోర్స్ పర్సన్ గా స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ ఆడపిల్లలు ధైర్యంగా సమస్యలను ఎదిరించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రతి రోజు ఏదో ఒక మూల ఆడపిల్లలపై అఘాయిత్యాలు నిత్యకృత్యంగా జరుగడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లలు సమస్యలు వచ్చినప్పుడు ఎదిరించే స్థాయికి ఎదగాలని, అలాగే సమస్యలు చెప్పుకుంటేనే పరిష్కారాలు లభిస్తాయని తెలిపారు. ఆడపిల్లలకు ప్రత్యేకంగా చట్టాలు రూపొందించ బడ్డాయని, బాలల చట్టాల పైన అవగాహన పెంచుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. బాల్య వివాహాల నిషేధ చట్టం, ఫోక్సో (లైంగిక వేధింపుల) చట్టం. బాలల న్యాయ చట్టం మొదలు తదితర చట్టాలు ప్రత్యేకంగా రూపొందించబడ్డాయని తెలియజేశారు. ఆడపిల్లలు ఎప్పుడు ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురయినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్1098, పోలీస్100 టోల్ ఫ్రీ నెంబర్స్ కి ఉచిత కాల్ ద్వారా రక్షణ పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలపై పాలకవర్గాలది కపట ప్రేమ

**ప్రజాపక్షం/ నర్సంపేట :** 42 శాతం బిసి రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే ను ఎత్తివేయాలని ఎంసిపిఐ(యూ) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళిడిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని అంగడి సెంటర్‌లో గల ఓంకార్ విగ్రహం ఎదుట ఎంసిపిఐ(యు) నాయకులు ప్లేకార్డులతో నిరసన తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 56శాతం ఉన్న బిసిలు 42 శాతం బిసి రిజర్వేషన్‌కు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 9 తీసుకొచ్చి చట్టబద్ధత లేకుండా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి , న్యాయస్థానంలో నిలబడకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో బిసి రిజర్వేషన్లను చేర్చి చట్టబద్ధత కల్పించాలన్నారు. తరతరాలుగా అగ్రవర్ణాలు, అగ్రకులాలు చట్టసభలను శాసిస్తూ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సామాజిక వర్గాలను అణచివేస్తున్నాయన్నారు. బిసిలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయన్నారు. బిసి జనాభా కనుగుణంగా రిజర్వేషన్లపై రాజకీయాలకు అతీతంగా ప్రజానికం సమరశీల ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా కోశాధికారి ఎండి మాషూక్, ఎంసిపిఐ(యు) చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్ , ఏఐఎఫ్‌డిఎస్ విద్యార్థి సంఘం గర్ల్స్ కన్వీనర్ గణిపాక బిందు, ఎఐఎఫ్‌డిఎస్ డివిజన్ కమిటీ సభ్యులు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఇద్దరు మహిళలు మృతి



**ప్రజాపక్షం/ములుగు:** వెంకటాపూర్ మండల కేంద్రంలో శనివారం ఉదయం తెల్లవారుజామున ఇద్దరు మహిళలు గుండెపోటుతో మృతి చెందారు. మండల కేంద్రానికి చెందిన అన్నెబోయిన సరోజన(50), బానోతు రమ(55) ఒకే రోజు ఇరువురు మహిళలు గుండెపోటుతో మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఒకే గ్రామంలో ఇద్దరు మహిళలు మృతి చెందడంతో గ్రామస్తులు అధిక సంఖ్యలో వారి పార్థివ దేహాలను సందర్శించి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు. సందర్శించిన వారిలో గ్రామ కమిటీ అధ్యక్షులు నర్ర భద్రయ్య, మాజీ మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ చంటి భద్రయ్య, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్, మాజీ సర్పంచ్‌లు మేడబోయిన అశోక్, సాద యాదగిరి, గడ్డమీది దేవేందర్, ఎండి రహిమొద్దీన్, మాజీ ఎంపిటిసిలు దగ్గు ప్రభాకర్ రావు, గాజుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల రామయ్య, శెట్టి శ్రీధర్, చిగురు దేవేందర్, మంద రవి చిట్టిమల్ల ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రామస్వామి



**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన కొమ్ము లింగయ్య యాదవ్ నిర్మలల కుమార్తె మనోజ నవీన్ యాదవ్ ల వివాహానికి బిఆర్ఎస్ పార్టీ బుధరావుపేట గ్రామ మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్ యాదవ్, ఖానాపురం మాజీ జడ్పిటిసి గుగులోతు బాలు నాయక్ లు శనివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ పిఏసిఎస్ సొసైటీ డైరెక్టర్ మేకల కుమార్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల యాదగిరిరావు, డివి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ మండల యువ నాయకులు ముద్దంగుల సంపత్, ఉడుగుల రాజు యాదవ్, ఎర్రబెల్లి మల్లయ్య, యాదవ్, తదితరులు ఉన్నారు.

## న్యాయవాది కుటుంబాన్ని పరామర్శించిన మాజి ఎంపిపి ప్రకాశ్



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మదునాపురం గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది కొడిదల సంజయ్ కుమార్ తండ్రి కొడిదల రాములు ఇటావల అనారోగ్యంతో మృతి చెందిగా కుటుంబాన్ని ఖానాపురం మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాశ్ రావు ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనువాస్‌రెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి లు అ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంజయ్ కుమార్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకలు వెంకట్ నరసయ్య ఎస్‌కె మౌలానా గూగులోత్ లక్ష్మి నామయక్ బంగారపు శ్రీనువాస్ గౌడ్ రవీందర్ కుటుంబ సభ్యులు గజ్వేల్ కోర్టు పిపి కోడిదల శంకర్ బంధువులు పాల్గోన్నారు.

# గోలేటిలో రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా టోర్నమెంట్ ప్రారంభం

**ప్రజాపక్షం / రెబ్బెన :** 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా అండర్ 14, అండర్ 19 బాలబాలికల టోర్నమెంట్ ప్రారంభోత్సవం గోలేటిలో శనివారం ఘనంగా జరిగింది. బెల్లంపల్లి సింగరే ణి జిఎం. విజయ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా టోర్నమెంట్‌ను గోలేటిలో నిర్వహించడం శుభ పరిణామమని, గోలేటిలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడిన క్రీడాకారులు ఉండడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడాకారులకు, రాష్ట్ర స్థాయి అధికారులకు క్లబ్‌లో గదులు (రూమ్స్) ఏర్పాటు చేయడం ద్వారా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. పిల్లలు క్రమశిక్షణతో ఆడి, జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సెపక్ తక్రా వైస్ ప్రెసిడెంట్ ఎస్. తిరుపతి, లయన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి స్పోర్ట్స్ అధ్యక్షులు లయన్ అన్నం రమేష్, తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా చైర్మన్ హన్మాందుల రాజా రెడ్డి, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎమ్. భాద్రేషం, తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ సలహాదారులు ఆర్. నారాయణ రెడ్డి, లయన్ ఆర్. నారాయణ రావు, లయన్ డి. రాజయ్య, తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా జాయింట్ సెక్రటరీ జరిఫుద్దీన్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కె. భాస్కర్, ఆర్. రామకృష్ణ, కు మ్మరి మల్లేష్, దినేష్ ఎం. శ్రీనివాస్ రావు, ఎమ్. వెంకటేశ్వర్లు, వి. మహేందర్ రెడ్డి, జి. శ్రీధర్, మారం శ్రీనివాస్, జగ్గయ్య, గుల్బామ్ చక్రపాణి, గజ్జెల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికుల హక్కుల సాధనే లక్ష్యం

## ఐఎన్‌టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకరరావు

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సంస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సింగరేణి కార్మికుల హక్కుల సాధనే ధ్యేయంగా ఐఎన్‌టియుసి పనిచేస్తుందని ఆ యూనియన్ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకరరావు స్పష్టం చేశారు. శనివారం ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్‌ఆర్‌పి 1 గనిలో ఫిట్ కార్యదర్శి శ్రీధర్ అధ్యక్షతన చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ సింగరేణిలో పరిష్కారం కాని సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ సహకారంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గుర్తింపు సంఘం, యాజమాన్యంతో కుమ్మక్కవడం వల్లే అధికారులు కార్మికులపై అధిక పని భారం మోపుతున్నారని ఆరోపించారు. గుర్తింపు కార్మిక సంఘం నిర్లక్ష్యం కారణంగానే సంస్థలో అనేక సమస్యలు పేరుకుపోయాయని విమర్శించారు. ఐఎన్‌టియుసి యూనియన్ కృషి వల్లే కార్మికుల సంక్షేమం, సంస్థకు కొత్త ప్రాజెక్టుల అనుమతులు సాధ్యమవుతాయని తెలిపారు. యూనియన్ పోరాటాలకు ఆకర్షితులైన కార్మికులు, ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బంది పెద్ద ఎత్తున ఐఎన్‌టియుసి యూనియన్‌లో స్వచ్ఛందంగా సభ్యులుగా చేరడం ఆనందంగా ఉందని, వారికి సభ్యత్వ రసీదులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు భీమ్ రావు, గరిగేస్వామి తిరుపతి



రాజు, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి మారేపల్లి బాపు, ఏరియా సెక్రటరీలు అనిల్, వెంకటేష్, తిరుపతి, అజిత్, యుగంధర్, సిరాజు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ భూములను పరిరక్షించాలి

**ప్రజాపక్షం / బెల్లంపల్లి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్‌ను ఆనుకుని ఉన్న సౌత్ క్రాస్ కట్ గని (సింగరేణి) భూమిని కొందరు దేవుడి పేరుతో కబ్జా చేసే ప్రయత్నాలను అఖిలపక్ష నాయకులు తీవ్రంగా ఖండించారు. సిపిఐ, కాంగ్రెస్, టిడిపి, బిఆర్‌ఎస్, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీల నాయకులు శనివారం కబ్జాకు గురవుతున్న భూమి వద్దకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. పద్మశాలి భవన్ ట్రస్ట్ వారు భూమిలోకి రెండు గేట్లు ఓపెన్ చేసి కబ్జాకు పాల్పడుతున్నారని మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం ఈ భూమి కబ్జాకు గురికాకుండా చూసి, ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఐ ఎఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట్ స్వామి మాట్లాడుతూ సింగరేణి ప్రభుత్వ భూములను కబ్జా చేయడానికి రియల్ ఎస్టేట్ మాఫియా పూనుకోవడాన్ని ఖండించారు. భూమి కబ్జా కాకుండా ఎంఎల్‌ఏ, సింగరేణి యాజమాన్యం చూడాలని డిమాండ్ చేశారు. శ్రావణపల్లి అండర్‌గ్రౌండ్ మైన్, ఓపెన్ కాస్ట్‌ను ప్రారంభించి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు మనిరాం సింగ్ మాట్లాడుతూ ఇది నిషేధిత ప్రాంతం (అబండెడ్ మైన్) కనుక ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని, సింగరేణి యాజమాన్యం ఈ భూమి



చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టి కబ్జాదారుల నుంచి రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఆడెపు రాజమౌళి, బొంతల లక్ష్మీనారాయణ, ఎండి అఫ్జల్, దేవసాని ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరీ ఆపుదాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం

**ప్రజాపక్షం/ఖానాపూర్:** బీజేపీ ఓటు దొంగతనాన్ని అడ్డుకోవాలన్న లక్ష్యంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన సంతకాల సేకరణ ప్రచారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు.శనివారం ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బీజేపీ ఓ దొంగతనాన్ని అడ్డుకోవడమే లక్ష్యంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "ఓటు చోరి సంతకాల సేకరణ ప్రచాఱ" ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ డిక్లరేషన్ ను సంతకాల ద్వారా తెలియజేయడానికి క్షేత్ర స్థాయిలో ప్రజలను చైతన్య పరిచి సంతకాలు సేకరించాలని పిలుపు నిచ్చారు.

# చెన్నూరులో యథేచ్ఛగా గుడుంబా అమ్మకాలు

**ప్రజాపక్షం/ చెన్నూర్:** చెన్నూరు మండలంలో అధికారు ల నిర్లక్ష్యం కారణంగా గుడుంబా అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. గత కొంతకాలంగా మండలంలోని ఆస్నాద్ గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలు జో రుగా జరుగుతూ పచ్చని కాపురాల్లో చిచ్చు రేపుతున్నాయి.



గుడుంబా కారణంగా ఇటీవల ఆస్నాద్ గ్రామంలో ఓ వ్యక్తి మత్తులో తన భార్యపై తీవ్రంగా దాడి చేశాడు. తండ్రి తీరుతో విసిగిపోయిన ఆయన కుమార్తె వడ్లకొండ రమాదేవి, గుడుంబా అమ్మకాలను అరికట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. గత కొంతకాలంగా ఆమె సంబంధిత అధికారుల చుట్టూ తిరుగుతున్నా, వారు స్పందించడం లేదని శనివారం విలేకరుల వద్ద తన గోడు వెళ్లబోసుకుంది. నాటుసారాయి ఉచ్చులో పడి తమలాంటి ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. గ్రామంలో బెల్టు దందాతో పాటు గుడుంబా అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నప్పటికీ, వారిపై చర్యలు తీసుకోకుండా కొందరు బడాబాబులు అధికారులకు మామూళ్ల ఆశ చూపి అడ్డుకుంటున్నారని రమాదేవి ఆరోపించింది. ఇప్పటికైనా మామూళ్ల మత్తును వీడి, ఆస్నాద్ గ్రామంలో నిషేధిత గుడుంబా అమ్మకాలను కట్టడి చేయాలని, తయారు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేసింది.

## గురుకుల ఉపాధ్యాయుల వేతనాలు తక్షణమే చెల్లించాలి




**ప్రజాపక్షం / కాగజ్‌నగర్:** గురుకుల ఉపాధ్యాయుల పెండింగ్ వే తనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతి కుమారి డిమాండ్ చేశారు. వేతనాలు పెండింగ్‌లో ఉండటం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. శనివారం కాగజ్‌నగర్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు, పారిటీ స్కేల్స్, మినిమమ్ టైం స్కేల్స్‌ను అమలు చేయాలని కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డియర్నెస్ అలవెన్స్ (డిఎ)లను కూడా వెంటనే చెల్లించాలని, డిప్యూటేషన్ (తాత్కాలిక నియామకం)లో ఉన్న ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు పంపించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాజ్ కమలాకర్ రెడ్డి, కాగజ్ నగర్ మండల అధ్యక్షులు మహిపాల్, జిల్లా కమిటీ సభ్యులు మహేష్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా సుదర్శన నరసింహ హోమం



**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** మండల కేంద్రంలోని వేల్పుగొండ లక్ష్మి నరసింహ సన్నిధిలో గల సీతారామచంద్ర స్వామి ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారం సుదర్శన నర్సింహ హోమాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఉదయం నుండి సాయంత్రం వరకు స్వామి వారికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు. ఉదయం సుప్రభాత సేవా కాలం ప్రబోధకి పారాయణలు మూర్తి కుంభ స్థాపన, అగ్నిప్రతిష్ట, ధ్వజపట ఆవాదసములు అనంతరం సుదర్శన నరసింహ హోమాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు పాదయాత్రలు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లలో పోషణ వాటిక ఏర్పాటు చేసుకోవాలి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** అంగన్వాడి సెంటర్లలో పోషణ వాటిక ఏర్పాటు చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి సావిత్రి అన్నారు. శనివారం మండలంలోని కామారెడ్డి గూడెంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సెంటర్లలో సెక్టార్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో తల్లులకు, పిల్లలకు అందించే పోషకాహారం మంచి పోషకాలతో అందించాలన్నారు. ప్రతి సెంటర్లో పోషక వాటిక ఏర్పాటు చేసి ఆకు కూరలు, కూరగాయలు మొక్కలు పెంచాలని పిల్లలు, తల్లులు అందరు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా పోషణమాసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ దేవేంద్ర, రమాతార, నిర్మల, రాములమ్మ పాల్గొన్నారు

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

యువ కాంగ్రెస్ నాయకుడు
కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఎన్నికలు ఎప్పు డొచ్చినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిం చుకోవాలని యువ కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్‌హా ల్‌లో మండల ఇంచార్జి బండకింది హరిబా బు అధ్యక్షతన మాజీ ఎంపీటీసీ మహ్మద్ మసూద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలెన్నో ప్రజా ప్రభుత్వం నెరవేర్చుతు ందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మ హిళలకు ఫ్రీ బస్సు, ఆరోగ్య శ్రీ పది లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అందిం చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. కావున స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించా లన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీని యర్ నాయకులు జంగిటి విద్యానాథ్, మా ర్కెట్ కమిటి చైర్మన్ నల్లనాగుల శ్వేత, ర వీందర్‌రెడ్డి, బాలకిషన్ గౌడ్, వెంకటరెడ్డి, భాస్కర్, బాలరాజు, గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సరస్వతి పుత్రికకు కరువైన లక్ష్మి కటాక్షం



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** చదువుల తల్లికి పేదరికం అడ్డొచ్చింది. నిరుపేద దళిత కు టుంబంలో పుట్టి సర్కార్, ప్రభుత్వ బ డుల్లోనే చదివి ఎంబీబీఎస్ సీటు సా ధించింది. ఇప్పటి వరకు అంతా బాగానే ఉ న్నా మెడికల్ కళాశాలలో ఫీజు కట్టడానికి డ బ్బులు లేక అయోమయంలో పడింది. ఎవ రైనా దాతలు తనకు సహకారం అంది ంచాలని వేడుకుంటుంది. తరిగొప్పుల మ ండలంలోని బొంతగట్టు నాగారం గ్రా మా నికి చెందిన ఇరుగు మెరినా కష్టపడి చ దువుకుని హైదరాబాద్ పఠాన్ చెరువు మహేశ్వర మెడికల్ కళాశాలలో సీటు సాధి ంచింది. మెరినా తండ్రి కనకయ్య స్థానికం గా కూలి నాలి పనులు చేసుకుంటున్నాడు. తల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందినా త ండ్రి కనకయ్య వృద్ధుడైనప్పటికీ చేతనైన కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషి ంచుకుంటూ కూతురు మెరినాను చదివిస్తు న్నాడు. మెరినాకు నీట్‌లో మంచి ర్యాంక్ రావడంతో మెడికల్ కౌన్సిలింగ్‌లో పఠాన్ చెరువు మహేశ్వర వైద్య కళాశాలలో సీటు లభించింది. ఎవరైనా దాతలు ఆదుకుని తన వైద్య చదువుకు సహకారం అందించాలని మెరినా కోరుతుంది. మెడికల్ కోర్సు పూర్తి అయ్యాక పేదలకు సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య వృద్ధిని ఎంచుకున్నట్లు మెరినా చెబుతుంది. దాతలు ఎవరైనా ముందుకు వచ్చినట్లయితే 96524 09042 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## బిసిల జీవితాలతో చెలగాటమాడితే సహించేది లేదు

జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు
కొట్టాల యాదగిరి ముదిరాజ్



**ప్రజాపక్షం/గజ్వేల్:** స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు వి ద్య, ఉద్యోగ నియామకాల్లో కలిసిరాని రాజకీయ పార్టీల కు పుట్టగతులు ఉండవని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ హెచ్చ రించారు. శనివారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టులను అడ్డం పె ట్టుకొని 42 శాతం రిజర్వేషన్ అడ్డుకున్న వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని పేర్కొన్నారు. ముఖ్య ంగాబిసిల జీవితాలతో చెలగాటమాడితే ఊరుకునేది లేద ని హెచ్చరిస్తూ, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధిని అడ్డు కుంటున్న రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్తామని ఆగ్ర హం వ్యక్తం చేశారు. 42 శాతం రాజకీయ రిజర్వేషన్‌తో పాటు విద్య, ఉద్యోగ నియామకాల బిల్లు అసెంబ్లీలో ప్రవే శపెట్టి ఆరు నెలలవుతుందని గుర్తు చేశారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదం పొందినప్పటికీ బిల్లులు గవర్నర్, రాష్ట్ర పతి వద్ద పెండింగ్‌లో ఉండడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాంత రిజర్వేషన్ అమలు కోసం జీవో నెంబర్ 9 తేగా, రాజకీయ పార్టీల అందతో కొన్ని దుష్టశక్తులు అడ్డుకున్నట్లు విమర్శించారు. అయితే రాష్ట్రపతి, గవర్నర్ వద్ద ఉన్న పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం సిఎం రేవంత్ రెడ్డి ప్రయత్నించకపోవడం తగదని నిలదీస్తూ వారిపై సుప్రీంకోర్టులో న్యాయపో రాటం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వే షన్ అమలు చేసే వరకు ఎన్నికలు నిర్వహించవద్దని, ఇందుకోసం ప్రజలను చైతన్యం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బార్ అసోసియేషన్ ఉపాధ్య క్షులు నరేష్ చారి, న్యాయవాది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సిజెఐపై దాడిని ఖండిస్తూ ప్రజా సంఘాల ర్యాలీ

బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులకు
అడ్డుకట్ట వేయాలని డిమాండ్




**ప్రజాపక్షం/గజ్వేల్:** భారతదేశ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై మతో న్మాదులు జరిపిన దాడిని ఖ ండిస్తూ గజ్వేల్ పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వ హించా రు. ఈ ర్యాలీకి వివిధ ప్రజా,ఉ పాధ్యాయ సంఘాలు, గజ్వేల్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యం వహించాయి. ఈ ర్యాలీలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు రాజేశం, తుమ్మ శ్రీనివాస్, ఏగొండ స్వామి, సత్యనారాయణ, చిప్పల యాదగిరి మాట్లాడుతూ, భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై జరుగుతున్న ఇలాంటి దాడులు దేశ ప్రగతికి అవరోధంగా మారుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదని స్పష్టం చేస్తూ మొత్తం న్యాయవ్యవస్థను లక్ష్యంగా చేసుకున్న కుట్ర అని తీవ్రంగా ఖండించారు. ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరిగిందంటే అది భారత ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావించా లని అన్నారు. అంతే కాకుండా దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించి దోషులను కఠినంగా శిక్షిస్తూ దేశ బహి ష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. న్యాయ వ్యవస్థకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ముఖ్యంగా దేశంలో ఆర్ఎస్ఎస్, బిజెపి శక్తులు పెట్రేగిపోతున్నట్లు వివరించారు.


## యార్డుల్లో పడరాని పాట్లు పడుతున్న రైతులు

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు
మచ్చవేణుగోపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/ సిద్దిపేట:** యూరియా కోసం చెప్పులు క్యూలైన్‌లో పెట్టి.. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవటా నికి రైతులు పడరాని పాట్లు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి ఆరోపించారు. శనివారం సిద్దిపేట వ్యవ సాయ మార్కెట్‌యార్డులో మొక్కజొన్న పంటను అమ్ముకో వటానికి రైతులు 20 రోజులుగా పడిగాపులుకాస్తున్నారని అన్నారు. తనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించా లని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆందో ళన చేపట్టారు. మొక్క జొన్న రైతులు మార్కెట్ యార్డులో రైతులు పడుతున్న ఇబ్బందులను వారిని అడిగి తెలుసుకు న్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవటం వల్ల రైతులు తమ పంటను దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నష్టాల్లో ఉన్న రైతులు దళారులకు పంటను అమ్ముకోవటం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మాజీ మంత్రి,సిద్ది పేట ఎమ్మెల్యే హరీష్‌రావు ఇప్పటికే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు. అయినా ప్రభుత్వం నుండి ఏలాంటి స్పందన లేదన్నారు. మరొక రెండు రోజుల్లో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించకుంటే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఉద్య మానికి శ్రీకారం చూడుతామని హెచ్చరించారు. ఈసమావే శంలో బిఆర్ఎస్ నేతలు సంతోష్, శ్రీనివాస్, శ్యాం, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సుశీలమ్మకు పలువురి నివాళులు



**ప్రజా పక్షం/నెక్కొండ:** టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి తాతమ్మ గంట సుశీలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, నెక్కొండ మండల కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు షేక్ షబ్బీర్, మార్కెట్ డైరెక్టర్ మహ్మద్ ఖలీల్, మహ్మద్ అన్వర్, మహ్మద్ అఫ్జల్ తదితరులు సుశీలమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రంజిత్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

మైనర్లకు వెహికల్ ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటాం



**ప్రజాపక్షం/రేగోడ్:** మండల లో ఉన్నతా అధికారుల ఆదేశాల మే రకు గాంధీ చౌక్ వద్ద ఎస్సై పోచయ్య సమావేశం లో మా ట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ మొబైల్ మాట్లాడుతూ హెల్మెట్ లే కుండా వాహాలు నడాపితే మైనర్లకు విద్యార్థులకు వాహాలు ఇస్తే వాహానాలు సీజ్ చేస్తామని అన్నారు .సైబర్ నేరాల పట్ల అప్ర మత్తంగా ఉండాలి ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఓటిపిలు చెప ్పవద్దని అన్నారు. వ్యక్తులు బ్యాంకు మేనేజర్ అంటూ కాల్ చేస్తు న్నారని వాళ్లకు ఓటిపి చెప్పవద్దని సూచించారు అనంతరం మా ట్లాడుతూ మద్యం సేవించి వాహానాలు నడిపితే వాహానాలు సీజ్ చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎ సిఐ , సిబ్బంది ఉన్నారు

## పప్పు ధాన్యాల సాగుపై దృష్టి సారించాలి

**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండల దుద్దెడ రైతు వేదికలో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం గురించి ఆత్మ నిర్భర్ భరత్‌లో భాగంగా పప్పు ధాన్యాల పెంపుదల ఆవశ్యకత పథకాన్ని ఢిల్లీ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభిం చారు.ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దుద్దెడ రైతు వేదికలో జిల్లా స్థాయిలో అధికారులు వీక్షిం చారు.ఈ పథకంలో రైతులకు పప్పు దినుసుల యొక్క ఆవశ్యక తను ఉత్పత్తి పెంచే మార్గాల గురించి వివరించారు.అలాగే సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించి అధిక దిగుబడులను సాధించాలని రైతులకు సూచించారు.కార్యక్రమంలో వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖలకు సంబంధించిన వివిధ పథకా లను ప్రధానమంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధి కారి కొండల్ రెడ్డి, ఉద్యానశాఖ అధికారి కౌసల్య, ఆయిల్ ఫెడ్ అధికారి భాస్కర్‌రెడ్డి, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపక శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ పరశురాములు, జిల్లాలోని వివిధ మండ లాల వ్యవసాయ అధికారులు పశు వైద్య అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు సిద్దిపేట కొండపాక గజ్వేల్ చేర్యాల సంబం ధించిన ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ రైతులు పాల్గొన్నారు.

## గేదెను తప్పించబోయి అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న కారు

**ప్రజాపక్షం/కొండపాక:** హైదరాబాద్ రాంపల్లి నుంచి కరీంనగర్ వెళ్తున్న కారు కొండపాక స్టేజి రవీంద్రనగర్ దగ్గరగేదెను తప్పించ బోయి రోడ్డు కిందకు దిగి చెట్టును ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రాజహంస, ప్రతాపరెడ్డి, తీవ్రంగా మల్లారెడ్డి స్వల్పంగా గాయప డ్డారు.సమాచారం తెలిసిన వెంటనే కొండపాక 108 సిబ్బంది మహేందర్, రమేష్ అంబులెన్స్‌లో గాయపడిన వారిని సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.

## బిసిలకు రాజ్యాధికారం అంశంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చిత్తశుద్ధి లేదు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** కాంగ్రెస్ ప్రభుత్వంబిసిరిజర్వేషన్లు 42శా తం ఇచ్చి బిసిలు రాజ్యాధికారం చేపట్టే అంశంలో బీఆర్ఎస్, బిజెపి పార్టీ వారికి చిత్తశుద్ధి లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తాచాటడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, భాస్కర్, అశోక్‌రెడ్డి, రమేష్, భాస్కర్, లావుడియ భాస్కర్, మదార్, రమేష్, వెంకన్న, హరీష్, ఎల్లయ్య, కృష్ణమూర్తి, శ్రీనివాస్, శ్రీకాంత్, మల్లయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు